ప్రకాశం జిల్లా 23.11.2022

సింగరాయకొండ ఒంటరి మహిళ హత్య మరియు దోపిడీ కేసు ను చేధించిన ప్రకాశం జిల్లా పోలీసులు.

గుంటూరు రేంజ్ డి.ఐ.జీ శ్రీ డాక్టర్ సీ.యం.త్రివిక్రమ్ వర్మ ఐపిఎస్ గారి మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ *IPS* గారి మార్గదర్శకత్వంలో సంక్లిష్ట కేసును చేధించిన ప్రకాశం జిల్లా పోలీసులు.

కేసును చేధించేందుకు కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన గుంటూరు రేంజ్ డి.ఐ.జీ గారు మరియు జిల్లా ఎస్పీ గారు

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ *IPS* గారి స్వీయ పర్యవేక్షణలో *Addl SP* (క్రైమ్) శ్రీ *SV* శ్రీధర్ రావు గారి మరియు ఒంగోలు *DSP*, *U* నాగరాజు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒంటరి మహిళ హత్య మరియు దోపిడీ కేసు కు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న నేరస్థులు అరెస్టు చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు.

చేదించిన కేసు వివరములు:
*Crime No & Section of law: 266/2022 U/S 120 (B), 449, 397, 302 r/w 34 IPC of Singarayakonda Police station.*

ముద్దాయిలు పేర్లు:-

1. గొల్లపూడి అశోక్, తండ్రి రమేష్, 20 సం II, యాదవ కులం, సోమరాజుపల్లి, సింగరాయకొండ,
2. మొహమ్మద్ జాఫర్ తండ్రి రహీం, 20 సం II, ముస్లిం కులం, గుజ్జుల యలమంద రెడ్డి కాలనీ, సింగరాయకొండ.
3. పరుసు సందీప్ @ చిన్ను, తండ్రి ఆదాం, 19 సం II, SC మాదిగ కులం, n/o పాలూరు గ్రామం, కందుకూరు మండలం, r/o గుజ్జుల యలమంద రెడ్డి కాలనీ, సింగరాయకొండ
4. అడకా భూలక్ష్మి, భర్త మోహన్ రావు, 47 సం II, యాదవ కులం, గంజివారి కళ్యాణమండపం వద్ద, సింగరాయకొండ,
5. గొల్లపూడి వరలక్ష్మి భర్త రమేష్, 37 సం, యడవ కులం, సోమరాజుపల్లి, సింగరాయకొండ, ప్రస్తుతం హనుమాన్ నగర్, సింగరాయకొండ.
6. చిటితోటి రాజశేకర్ తండ్రి ప్రకాశం, 36 సం, SC మాల కులం, సోమరాజుపల్లి, సింగరాయకొండ.

రికవరీ చేసిన సొత్తు:

1. *Gold Chain – 1, (22 grams)*
2. *Gold Bangles – 4, (43 grams)*
3. *Gold Ear Studs – 1 pair, (2.5 grams)*
4. *Gold ring – 1, (6 grams)*

5. Gold Mateelu – 1 pair (3 grams)

6. Nose stud – 1 (0.2 grams)

మొత్తం రికవరీ చేసిన సొత్తు విలువ సుమారు: 2,00,000/-

ముద్దాయిలు నేరం చేసిన విధానము:

ముద్దాయిలు తప్పుడు మార్గాలలో తొందరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, ఒంటరిగా ఉన్న మహిళ అయిన మృతురాలు నారాయణమ్మ ను ఎంచుకొని, కుట్ర పన్ని, ఒక పధకం ప్రకారము గత 2 నెలలుగా ఆమె పక్కన పోర్షన్ ఇంట్లో అద్దెకు చేరి, ఆమె పై రెక్కీ నిర్వహించి, ఎవరు లేని సమయం లో తన ఇంటిలోనికి ప్రవేశించి, కత్తితో బెదిరించి, కొట్టి, గాయపరిచి, చంపి, తన ఒంటి మీద ఉన్నటువంటి బంగారు ఆభరణాలు దోచుకున్నారు. నేరాన్ని అతి తక్కువ సమయంలో ముగించి ఎటువంటి క్లూస్ దొరకకుండా జాగ్రత్త పడుతూ త్వరితగతిన అక్కడి నుంచి పారిపోయినారు.

ఛేదించిన కేసు జరిగిన విధానం:

ఈ కేసులో ముద్దాయిలు నేరం చేయుటకు ముందుగా సుమారు 2 నెలలు నుండి ఒక పధకం ప్రకారము రెక్కి నిర్వహించి 17.11.2022 రాత్రి 07.30 సమయంలో ముగ్గురు ముద్దాయిలు మృతురాలి ఇంటి వద్దకు చేరుకొని సమయం కోసం వేచి చూస్తుండగా, మిగిలిన ముద్దాయిలు వచ్చి పొయ్యే వారిని గమనిస్తూ, వీరికి సమాచారం ఇస్తూ, కొద్దిసేపటికి ముగ్గురు ముద్దాయిలు మృతురాలి ఇంటి లోకి గోడ దూకి ప్రవేశించి, మృతురాలి కి నోరు మూసి, కత్తి తో బెదిరించి, కొట్టి, గాయపరిచి, చంపి, తన ఒంటి మీద ఉన్నటువంటి సుమారు 10 సవర్ల బరువు కలిగిన బంగారు ఆభరణాలు దోచుకుని పారిపోయినారు.

ఈ కేసును ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు Addl SP (క్రైమ్) శ్రీ SV శ్రీధర్ రావు గారి మరియు ఒంగోలు DSP, U నాగరాజు గారి ఆధ్వర్యంలో సమర్ధవంతమైన మరియు నేరాల కనుకోనుటలో నైపుణ్యం వున్న అధికారులు మరియు సిబ్బందితో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటుచేసి, నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు జారీ చేస్తూ ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ నేర పద్దతులు మరియు గతంలో జిల్లాలో జరిగిన ఈ తరహా నేరాలకు పాల్పడిన నేరస్తుల నేర విధానం గురించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరిపించి, చుట్టుపక్కల చెడునడత కలిగిన వారి మీద ప్రత్యేక దృష్టి సారించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను చాకచక్యంగా సింగరాయకొండ ఇన్స్పెక్టర్ D. రంగనాథ్ మరియు వారి సిబ్బందితో తేది: 23.11.2022 న సింగరాయకొండలోని గంజి వారి కళ్యాణమండపం వద్ద అరెస్ట్ చేయటం జరిగింది.

అభినందనలు: ఈ కేసుల నిందితులను పట్టుకోనుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన Addl SP (క్రైమ్) శ్రీ SV శ్రీధర్ రావు, ఒంగోలు DSP, U నాగరాజు, సింగరాయ కొండ CI D. రంగనాథ్ , సింగరాయకొండ SI, Md. ఫిరోజా ఫాతిమా, జరుగుమల్లి SI, వెంకటేశ్వరరావు, టంగుటూరు SI, Sk ఖాదర్ బాష, సిబ్బంది ASI Sk మహబూబ్ బాష, HC M.శ్రీమన్నారాయణ, PCs శ్రీను, మహేష్, వేణు, ARPC చిన్న వెంకటయ్య, హోం గార్డ్ లు అనిల్ కుమార్, ఉపేంద్ర లను గుంటూరు రేంజ్ DIG గారు మరియు జిల్లా ఎస్పీగారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసినారు.


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM POLICE


PRAKASAM POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE
POLICE


PRAKASAM
POLICE
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE